# కుట్రదారులు ఏకమవుతున్నారు



ఉద్యమ కారులతో సర్దార్ రవీందర్‌సింగ్

- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్

సుల్తానాబాద్, నవంబర్ 4: పచ్చటి తెలంగాణలో చిచ్చు పెట్టేందుకు కుట్రదారులంతా ఏకమవుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్, పెద్దపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి సర్దార్ రవీందర్‌సింగ్ సూచించారు. శనివారం సుల్తానాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో పట్టణ ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. విజయానికి అనుసరించాల్సిన వ్యూహంపై దిశానిర్దేశం చేశారు. ప్రజలు కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాయమాటలు నమ్మవద్దని కోరారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని పథకాలను ఆదరించాలని కోరారు. నూతనంగా ప్రవేశపెట్టిన సౌభాగ్యలక్ష్మి పథకంలో అర్హులైన ప్రతి మహిళలకు రూ. 3 వేలు, గ్యాస్ కేవలం రూ. 4 వందలు, రేషన్ కార్డుపై సన్నబియ్యం, రూ. 15 లక్షల ఆరోగ్యశ్రీ, కార్డు దారుడు చనిపోతే రూ. 5 లక్షల భీమా పథకాలతో పాటు, రైతుల కోసం రైతు భీమా, రైతుబంధు, 24 గంటల ఉచిత విద్యుత్, పుష్కలంగా అందిస్తున్న సాగునీరు, పండిన పంటను కేంద్రం కోనుగోలు చేయకున్న రాష్ట్రంలోని రైతులు నష్టపోవద్దనీ రాష్ట్ర ప్రభుత్వమే కోనుగోలు చేసిందనీ గుర్తు చేశారు. కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకం ద్వారా ప్రతి పేదింటి మహిళలకు ఎంతో అసరగా నిలుస్తున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్‌కు అధికారం ఇచ్చి అక్కడి ప్రజలు భాద పడుతున్నారనీ తెలిపారు. 24 గంటల కరెంట్ ఎందుకు 3 గంటలు చాలంటున్న కాంగ్రెసుకు అధికారం ఇచ్చుడు అవసరమా రైతులు నిర్ణయించుకోవాలన్నారు. మరోసారి దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించాలని కోరారు. పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు పారుపెల్లి గుణపతి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీతారమేశ్, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు పాల రామారావు, ఏఎంసీ చైర్మన్ బుర్ర మౌనికాశ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ అయిల రమేశ్, కౌన్సిలర్లు అనుమాల అరుణాబాపురావు, రెవెల్లి తిరుపతి, కూకట్ల గోపి, గుర్రాల శ్రీనివాస్, పసెడ్ల మమతాసంపత్, నాయకులు పల్ల సురేశ్, సూరశ్యాం, తిప్పారపు దయాకర్, డాక్టర్ కలీం, సాజిద్, అడేపు అంబదాసు, వేగోళం రవీందర్, వల్స నీలయ్య, ఉస్తేం రవీందర్, మియ్యాపురం శ్రీనివాస్, ఎల్‌రావు, పెగడ పరుశరాములు, బైరగోని ప్రభాకర్, బండి సంపత్, కనవేని సతీష్, అమ్ముల భూమయ్య, గెల్లు శ్రీనివాస్, గెల్లు ముత్యాలు, న్యాతరి ప్రభాకర్, వెయ్యికండ్ల నరేందర్, వడ్లూరి శ్రీనివాస్, బండ తిరుపతి, సరేశ్ తదితరులు ఉన్నారు.



సుల్తానాబాద్ రూరల్ : నీరుకుళ్లలో ఎమ్మెల్యేను శాలువాతో సన్మానిస్తున్న గ్రామస్తులు

# కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మద్దు

- సంక్షేమ సర్కారును ఆదరించండి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి
- సుల్తానాబాద్ మండలం నీరుకుళ్లలో ప్రచారం

సుల్తానాబాద్‌రూరల్,నవంబర్ 4: కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని పెద్దపల్లి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి మనోహర్‌రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం సుల్తానాబాద్ మండలం నీరుకుళ్లలో విస్తృత ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓటు అభ్యర్థించారు. అంతకుముందు గ్రామ సర్పంచ్, నాయకులు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికి పూలమాల వేసి శాలువాలతో సన్మానించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి, బొట్టుపెటి అశ్వీరదించారు. ఈ సందర్భంగా మనోహర్ రెడ్డి మాట్లాడుతు. రూ. 47 కోట్లతో మానేరు వాగుపై నిర్మించామని చెప్పారు. చెక్ డ్యాం నిర్మాణాంతో కొత్త మానేటి రంగనాయక స్వామి ఆలయానికి నూతన శోభ వచ్చిందన్నారు. ప్రజలు అభివృద్ధిని చూసి బీఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బీఎస్ జిల్లా అధ్యక్షుడు పాల రామారావు, పొన్నమనేని బాలాజీరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్‌రావు, వైస్ ఎంపీపీ కోట స్వప్న-రాంరెడి, ఆర్‌బీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు కాసర్ల అనంత రెడ్డి, సర్పంచులు కోటగిరి విజేందర్‌గౌడ్, పోలు అంజయ్య, కోలిపాక అరుణజ్యోతి-పెద్దన్న, కోయ్యాడ స్వప్న-అరుణ్‌కుమార్, వీరగోని సుజాత-రమేశ్‌గౌడ్, ఎంపీటీసీ శ్రీలం శంకర్, ఆర్‌బీఎస్ మండలాధ్యక్షుడు రాజమల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు అయిల రమేశ్, ధీకొండ భూమేశ్‌కుమార్, మాధవరావు, వీరయ్య, సంజీవ్, సంపత్, ప్రకాశ్‌రావు, వెంక న్న, సురేశ్, వాసు, కుమార్ బాబు, అనిల్, సతీశ్, రాకేశ్, రమేశ్, ప్రవీణ్, రాజయ్య, మధు, రఘు, రంజిత్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## విచారణ కోసం డీసీపీకి సిఫారసు చేసాం

మంథని, నవంబర్4: కమాన్‌పూర్ ఎంపీపీ రాచకొండ లక్ష్మి రవి చేసిన ఫిర్యాదుపై విచారణ కోసం పెద్దపల్లి జోన్ డీసీపీ చైతన్యకు సిఫారసు చేశామని మంథని నియోజకవర్గ ఎన్నికల అధికారి హనుమా నాయక్ తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్ బాబు, ఆయన సోదరుడు శ్రీను బాబు, కరీంనగర్‌కు చెందిన ప్రసాద్ రెడ్డి తమను కాంగ్రెస్‌లో చేరాలని ప్రలోభపెడుతున్నారని ఫిర్యాదు చేశారన్నారు. దీనిపై పూర్తి స్థాయిలో పూర్వ పరాలు పరిశీలించి విచారణ చేయాలని డీసీపీకి సిఫారసు చేశామని ఆయన వెల్లడించారు.

## ప్రజా సంక్షేమానికి పెద్దపీట : ఎమ్మెల్యే సుంకె



బూరుగుపల్లిలో సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న కాసారం గ్రామ యువకులు

గంగాధర, నవంబర్ 4: ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని కాసారం గ్రామానికి చెందిన 50 మంది యువకులు శనివారం బూరుగుపల్లిలో ఎమ్మెల్యే రవిశంకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాగి మహిపాల్‌రావు, పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు, సర్పంచులు మడ్లపెల్లి గంగాధర్, వేముల దామోదర్, నాయకులు దూలం శంకర్‌గౌడ్, రేండ్ల శ్రీనివాస్, అట్ల శేఖర్ రెడ్డి, గడ్డం స్వామి తదితరులు పాల్గొన్నారు.


# చైతన్యవంతమైన గడ్డ హుజూరాబాద్



మాట్లాడుతున్న మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, పక్కన బండ శ్రీనివాస్ తదితరులు

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 4: 'హుజూరాబాద్ గడ్డ రాజకీయంగా ఎంతో చైతన్యవంతమైనది. ప్రతిపక్షాల మాయమాటలకు ఇక్కడి ప్రజలు లొంగరు. ఎప్పుడు అభివృద్ధిని ఆకాంక్షించే ప్రజలు బీఆర్ఎస్‌కు అండగా నిలుస్తున్నరు. నాడు ఉద్యమంలో ఎలాగైతే అండగా ఉన్నారో.. నేడు కూడా అభివృద్ధి చేస్తున్న అధికార పార్టీకే అండగా ఉండి మద్దతు తెలుపుతుస్నరు.' అని హుజూరాబాద్, హుస్నాబాద్ నియోజకవర్గాల కో-ఆర్డినేటర్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్‌రెడ్డి ప్రచారానికి అడుగడుగునా చక్కని స్పందన వస్తున్నదని, సంక్షేమ ప్రభుత్వాన్ని కాపాడుకోవడానికి ప్రజలే స్వచ్ఛందంగా తరలివచ్చి మద్దతు తెలుపుతున్నారన్నారు. సంక్షేమానికి కట్టుబడి ఉన్న బీఆర్ఎస్‌కు అండగా ఉండాలని, కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకొని నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. హుజూరాబాద్ పట్టణంలోని సిటీ సెంట్రల్‌హాల్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోరాడి సాధించుకున్న సొంత రాష్ట్రంలో మూడోసారి సీఎంగా బీఆర్ఎస్ అధినేత కేసీఆరే ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. తొమ్మిదన్నరేండ్లల్లో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. యాభై ఏండ్ల కాంగ్రెస్ పాలనలో, పదేండ్ల బీజేపీ పాలనలో తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని ప్రజలు మండిపడుతున్నారన్నారు. కేవలం కేసీఆర్ దూరదృష్టితో, సమర్థతతో మాత్రమే తెలంగాణలో పేదల సంక్షేమం, వ్యవసాయరంగ అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి జరిగిందని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలపై ఆ పార్టీ నేతలకే గ్యారెంటీ లేదని ఎద్దేవా చేశారు. నలభై ఏండ్ల నుంచి హుజూరాబాద్ గడ్డమీద కాంగ్రెస్ గెలిచి బట్ట కట్ట లేదని, ఆ పార్టీని ప్రజలు ఎప్పుడో మరిచిపోయారని పేర్కొన్నారు. అన్ని సర్వేలు రాష్ట్రంలో బీజేపీకి మూడు నుంచి నాలుగు సీట్ల కంటే ఎక్కువ రావని తేల్చి చెబుతుండగా, అదే సర్వేలు బీఆర్ఎస్‌కు 70 నుంచి 80 సీట్లు వస్తాయని స్పష్టం చేస్తున్నాయని గుర్తు చేశారు. కొంతమంది పార్టీ బీఫాంతో గెలిచి ప్రజల ఆకాంక్షలను కాదని, ఇతర పార్టీల నేతల ప్రలోభాలకు లొంగి పార్టీ మారుతున్నారని, అలాంటి వారు వెళ్లినంత మాత్రాన బీఆర్ఎస్‌కు ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసం కోల్పోయిన వారిని ప్రతిపక్షాల నేతలు పోగుచేసుకుని రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే ప్రజలు అంత గుడ్డిగా నమ్మరని హితవు పలికారు. సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బండ శ్రీనివాస్, హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక, వైస్ చైర్‌పర్సన్ కొలిపాక నిర్మల, సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్‌రెడ్డి, రాష్ట్ర నాయకుడు వర్ధినేని రవీందర్‌రావు, రావుల రాజలింగారెడ్డి, కౌన్సిలర్లు కే లావణ్య, ఎం ఉమాదేవి, కే రమాదేవి, టీ శ్రీనివాసగౌడ్, పట్టణ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, నాయకులు ఇరుమల సురేందర్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, కొండ్ర నరేశ్, ఎండీ ఇమ్రాన్, వి రాజిరెడ్డి, ఎం శ్రీనివాస్, గంట కొమురయ్య, పంజాల శ్రీధర్, నల్ల బాలరాజు, ఎం కుమార్ యాదవ్, ఎండీ సలీం, లక్ష్మణామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల వ్యయాన్ని పక్కాగా నమోదు చేయాలి



మాట్లాడుతున్న పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆశీశ్ యాదవ్

పెద్దపల్లి, నవంబర్4: అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల ఖర్చులను పక్కాగా నమోదు చేయాలని పెద్దపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకులు ఆశీశ్ యాదవ్, సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఎన్నికల ఖర్చుల నమోదుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గ పరిధిలో అధికారులు మంచి పనితీరు కనబరుస్తున్నారని మెచ్చుకున్నారు, స్టాటిక్ సర్వేలన్స్ బృందాల వద్ద 24 గంటల పాటు వీడియోగ్రఫీ అందుబాటులో ఉండాలన్నారు. స్టాటిస్టిక్స్ సర్వేలెన్సు చెక్ పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు 24 గంటల పాటు పని చేయాలని, ఏదైనా ఇబ్బంది ఎదురైతే వెంటనే సమాచారం అందించాలన్నారు. మహిళలను చెక్ చేసే సమయంలో మహిళా సిబ్బంది అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజా ఎన్నికల కమిషన్‌కు సమర్పించాల్సిన నివేదికలను, అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల నమోదు వివరాల ప్రతినీ సకాలంలో సమర్పించాలని సూచించారు. రూ. 10 లక్షల కంటే అధికంగా నగదు, ఆభరణాలు జప్తు చేసినట్లయితే వెంటనే ఐటీ శాఖకు సమాచారం అందించాలన్నారు. ఎన్నికల ప్రచార సభలు నిర్వహించే సమయంలో ప్రతి అంశాన్ని వివరిస్తూ ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు వీడియో సర్వేలెన్స్ బృందాలు వీడియోలు సమర్పించాలన్నారు. అనంతరం కలెక్టరేట్‌లోని సమీకృత జిల్లా ఫిర్యాదుల పర్యవేక్షణ కేంద్రాన్ని తనిఖీ చేసి 1950 టోల్ ఫ్రీ నంబర్, సీ విజల్ యాప్, సోషల్ మీడియా మానిటరింగ్, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్, ఎంసీఎంసీ కమిటీ పని తీరు వివరాలను అడిగి తెలుసుకు న్నారు. సమావేశంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల, పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేశ్, అసిస్టెంట్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రవిబాబు పాల్గొన్నారు.

## గంగుల నామినేషన్‌కు విరాళం

కార్పొరేషన్, నవంబర్ 4: కరీంనగర్ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి మంత్రి గంగుల కమలాకర్‌కు 9వ డివిజన్‌లోని మల్లికార్జున కాలనీ వాసులు నామినేషన్ కోసం ₹10 వేల విరాళాన్ని అందించారు. మంత్రి గంగులకు తమ కాలనీ నుంచి పూర్తిస్థాయిలో మద్దతు ఉంటుందని తెలిపారు. భారీ మెజార్టీతో మంత్రిని గెలిపించుకుంటామని కాలనీ మహిళలు స్పష్టం చేశారు.